

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 21 జూలై 2025 పేజీలు 9


## బోనాల వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 20):**వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వెంకటాపూర్ తాండా పెద్దమ్మ తల్లి బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి(స్పీకర్), వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.

### తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు

# ప్రతీక బోనాలు

## ఖిల్లా మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 20): తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక బోనాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని కిల్ల మైసమ్మ దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి దేప భాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. మన తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాల ప్రతీక బోనాల పండుగని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను కేటాయించి, మన సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించిందని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై అమ్మలను కన్న అమ్మ ఆదిపరాశక్తి దీవెనలు ఎప్పుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత, సురేంద్ర కుమార్, బండి మధుసూదన్ రావు, శంకర్ యాదవ్, సామిడి గోపాల్ రెడ్డి, గట్ల రవీందర్, తలాటి రమేష్ నేత, జగన్, జ్ఞానేశ్వర్, శేఖర్, సుభాన్, శ్రీధర్, జంగారెడ్డి, శ్రీశైలం, సందీప్, నబి, సంతోష్, విప్లవ రెడ్డి, లక్ష్మి, రేణుక, మాధవి, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు..

-బోనాల పండుగ సందర్భంగా సెలవు -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 20):**నేడు (సోమ వారం) బోనాల పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా లో జరిగే ప్రజా వాణి రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు రాకూడదని విజ్ఞప్తి చేశారు.

## ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే సబితా



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 20):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యావత్ తెలంగాణ ప్రజలందరి తోపాటు ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలందరి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎల్లవేళ అమ్మవార్ల కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, అధ్యక్షులు శీను నాయక్, అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

### జడ్పిటిసి, ఎంపీటీసీ

## ఎన్నికలకు రంగం సిద్ధం...

- జిల్లాలో 20 జడ్పీటీసీ,20 ఎంపీపీ స్థానాలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 20):** రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి, ఎంపీటీసీల స్థానాలను ఖరారు చేస్తూ గత బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 3లో

### ఇర్విన్ పిహెచ్‌సికి మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్

## ఏమైంది సారూ..!




అప్పటి మంత్రి సంభాని చంద్రశేఖర్‌చే పిహెచ్‌సిని ప్రారంభించిన శిలాఫలం

2లో

# ఇర్విన్ పిహెచ్‌సికి మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఏమైంది సారూ..!

- 2009 జూన్ 2 న అప్పటి వైద్యారోగ్యశాఖ మంత్రి సంభాని చంద్రశేఖర్‌చే ప్రారంభమైన ఇర్విన్ పిహెచ్‌సి
- రోగుల 24 గంటల అవసరాల నిమిత్తం పిహెచ్‌సికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు డిడి చెల్లించి, ఏర్పాటుకు దిమ్మె నిర్మించినప్పటికి నేటికి అతీగతిలేని ట్రాన్స్‌ఫార్మర్
- చేసేది లేక గతకొన్నేండ్లుగా సమీప పొలాల రైతులకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ నుండే ఆసుపత్రికి విద్యుత్ కనెక్షన్
- మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ అమర్చి ఇబ్బందులు తీర్చాలని స్థానిక లైన్‌మెన్ మొదలు, విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు పిహెచ్‌సి వైద్య సిబ్బంది విన్నపించినా కానరాని ఫలితం
- ఎమ్మెల్యే కసిరెడ్డి, సంబంధితశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేకచొరవచూపి ఇర్విన్ పిహెచ్‌సికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు



ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం



పిహెచ్‌సి ఆవరణలో మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు నిర్మించిన దిమ్మె

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20):వంద రూపాయల బిల్లు పెండింగ్ ఉంటే వినియోదారుడికి పదిమార్లు ఫోన్‌చేసి బిల్లుకట్టేంతవరకు వదిలిపెట్టని విద్యుత్‌శాఖకు దాదాపు 16యేండ్ల కిందట ప్రజలందరి ప్రయోజనార్థం నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు నిర్ణీత రుసుమును డిడి రూపంలో చెల్లించినప్పటికి నేటికి అతీగతిలేని వైనం స్థానికులను విస్తుగొలుపుతున్నది. అప్పట్లో చెల్లించిన డిడి ఎటుపోయిందో.. మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఏమైందో తెలియక ప్రస్తుతం పదులసంఖ్యలో గ్రామాలు, తాండాల పేద, మధ్యతరగతివర్గాలకు వైద్యం అందించే ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రస్తుతం పిహెచ్‌సి సమీపంలోని ఓ రైతు దయాదాక్షిణ్యాల మీద విద్యుత్ కనెక్షన్ కొనసాగుతుండడం అధికారుల పట్టింపులేనితనాన్ని ఎత్తిచూపుతున్నది. వివరాల్లోకి వెళితే.. పేద, మధ్యతరగతివర్గాల ప్రజల ఆరోగ్యపరిరక్షణను కాంక్షించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలం ఇర్విన్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని నిర్మించారు. ఇందుకుగాను ఇర్విన్ సమీపంలో గిరికొత్తపల్లి రహదారి పక్కన 2006 మే 31న అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే దివంగత ఎడ్మ కిష్టారెడ్డి ఆధ్వర్యంలో అప్పటి హోంశాఖమంత్రి కందూరి జానారెడ్డి ఇర్విన్ పిహెచ్‌సి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయగా భవన నిర్మాణం పూర్తయిన అనంతరం 2009 జూన్ 2న అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సంభాని చంద్రశేఖర్ చేతులమీదుగా పిహెచ్‌సిని ప్రారంభించారు. అయితే ఇర్విన్‌తో పాటు సమీప గ్రామాలు, తాండాలకు చెందిన పేదలకు వైద్యసేవలందించేందుకు వీలుగా 24గంటల నిరంతర విద్యుత్ కొరకు ఈ ఆసుపత్రికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరుచేసేలా అప్పట్లో సంబంధితశాఖకు నిర్ణీత రుసుమును డిడి రూపంలో చెల్లించి, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అవసరమైన దిమ్మె నిర్మాణం సైతం పూర్తిచేసినప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన ముగిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పాలనలో సైతం నేటికి ఎలాంటి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈ పిహెచ్‌సి ఆవరణలో ఏర్పాటుచేయలేదు. తమ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వీలుగా మంజూరైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చాలని సంబంధితశాఖ లైన్‌మెన్ మొదలు అధికారుల వరకు ప్రథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బంది పలుమార్లు విన్నపించినా ఎలాంటి ఫలితం లేకుండ పోయిందని, దీంతో చేసేది లేక పిహెచ్‌సికి సమీపంలోని ఓ రైతు విద్యుత్‌శాఖకు నిర్ణీత రుసుమునుడిడి రూపంలో చెలించి ఏర్పాటుచేకున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌నుండి యేండ్ల కాలంగా విద్యుత్ కనెక్షన్ కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం పేదల ఆరోగ్యపరిరక్షణకు కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్న ఈ తరుణంలో కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి మంజూరైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏమైందో సంబంధితశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవేళ పిహెచ్‌సికి ప్రస్తుతం విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన రైతు ససేమిరా అని కనెక్షన్ తొలగిస్తే ఇర్విన్ పిహెచ్‌సి అంధకారంలో మగ్గాల్సిందేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్‌శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపి ఇర్విన్ పిహెచ్‌సికి మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఏమైందో సమగ్ర విచారణ చేపట్టడంతో పాటు వెంటనే పిహెచ్‌సిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని ఇర్విన్‌తో పాటు సమీప గ్రామాలు, తాండాల ప్రజలు కోరుతున్నారు.



## మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటుచేయాలి



గాదెమోని దళపతిగౌడ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వహాయంలో లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ప్రతిరోజు వివిధ గ్రామాలు, తాండాల పేదలు పెద్ద సంఖ్యలో వైద్యం కొరకు వస్తుంటారు. ఈ ఆసుపత్రి అత్యవసర వైద్యసదుపాయాలతో ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అప్పట్లో విద్యుత్‌శాఖకు డిడి చెల్లించినట్లు తెలిసింది. అయినప్పటికి నేటికి ఆ శాఖ అధికారులు పిహెచ్‌సి లో ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చకపోవడం వింతగా వుంది. వెంటనే సమగ్ర విచారణ చేపట్టి ఇర్విన్ పిహెచ్‌సికి మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేయాలి.

## అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ట్రాన్స్‌ఫార్మన్ ఏమైందో తేల్చాలి

రాజమోని పుష్పలతజంగయ్యాయాదవ్ – మాజీ సర్పంచ్, ఇర్విన్



పేద, మధ్యతరగతివర్గాల వైద్యం కొరకు ప్రభుత్వం నిర్మించిన ఇర్విన్ పిహెచ్‌సిలో ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వహాయంలో అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి మాడ్గుల మండలంలో కరెంట్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆయన హాయంలో పిహెచ్‌సికి మంజూరైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏమైందో సంబంధితశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి దోషులు ఎంతటివారైనా చట్టప్రకారం చర్యలు చేపట్టడంతో పాటు పిహెచ్‌సి అవసరాల నిమిత్తం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేయాలి.

## రికార్డులు పరిశీలించి పిహెచ్‌సిలో ప్రత్యేకట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసేలా చూస్తాం

శ్రీనివాసరావు, మాడ్గుల విద్యుత్‌శాఖ ఏఈ



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హాయంలో ఇర్విన్ పిహెచ్‌సి నిర్మాణం పూర్తయింది. ఈ పిహెచ్‌సికి విద్యుత్ కనెక్షన్ కొరకు డిడి చెల్లించారా లేదా, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైందా అనే విషయాలను ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎస్.ఈ పరిధిలోని రికార్డులు పరిశీలించి తగిన చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ఇర్విన్ పిహెచ్‌సికి విద్యుత్ కనెక్షన్ కొరకు డిడి చెల్లించి వుంటే వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసేలా చర్యలు చేపడ్తాం.

# ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:20): మండల కేంద్రము లోని యు ఎన్ ఆర్ పంక్షన్ హాలులో ఆదివారం నాడు జిల్లేడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎంగాన్న గారి బాలయ్య మనవడి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు. సయ్యద్ హాఫిజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బేక్కెం శశిధర్, కిషాన్ మోర్చా అద్యక్షులు యేళ్లేశ్వర్, మాసుల సత్తయ్య, చించేటీ కిష్టయ్య, రాములు, మీది గడ్డ శ్రీనివాస్, పొట్టి బాల్ చెంద్రయ్య, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లిలో ఘనంగా బోనాల ఉత్సవాలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:20): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఆదివారం నాడు ఘనంగా బోనాల ఉత్సవాలు జరిపారు. ప్రతి సంవత్సరము ఆషాఢ మాసంలో జరుపుకొన్నట్టు ఈ సంవత్సరం కూడా భారీ బందోబస్తు తో బోనాల పండుగ ను జరుపుకొన్నా ట్టు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య తెలిపారు. స్థానిక అడిషనల్ ఎస్ ఐ. వెంకటేశ్, ఏ ఎస్ ఐ, సక్రునాయక్, శ్రీశైలం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బంగారు అంజయ్య యాదవ్, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు సృష్టించుకుని వాటిలో రాణించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 20) నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు సృష్టించుకొని స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాలే మల్లయ్య కుమారుడు నూతనంగా ఏర్పాటుచేసిన మిస్టర్ జంజర్ టి పాయింట్ ను ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ పాయింట్,నిర్వాహకులను అభినందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగ్లీ రాములు,గుర్రం కేశవులు, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు ,మానయ్య, జగన్,కృష్ణా నాయక్,ఫరీద్, ప్రసాద్,కొండల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విజయ్ రాథోడ్,సురేష్ నాయక్,శీను నాయక్, పాల్గొన్నారు.

## యువతీ యువకులు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని స్థిరపడాలి : టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 20) ప్రస్తుత పరిస్థితులలో యువతి, యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని స్థిరపడాలని ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుని కుమారుడు ఏర్పాటుచేసిన టీ పాయింటును ఆదివారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని వాటిలో రాణించాలని ఆయన అన్నారు .యువత చిన్న వ్యాపారాలను సైతం ఆత్మవిశ్వాసంతో ప్రారంభించుకొని ముందుకు సాగితేనే ఫలితం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితేనే వారు భవిష్యత్తులో స్థిరపడతారని యువత వారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జీవితాలను నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత పౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మల్లీ రాములు, ఎంగలి యాదగిరి, కొండల్ యాదవ్, కుమార్ గౌడ్, ఉన్నారు.

# జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు రంగం సిద్ధం...

*మొదటిపేజీ తరువాయి...* త్వరలోనే స్థానిక సంస్థల షెడ్యూల్ విడుదల చేయనున్ననేపథ్యంలో ప్రభుత్వం జిల్లాల వారీగా స్థానాలను ఖరారు చేసి జాబితాను విడుదలచేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఆదేశాలు సైతం అందినట్లు తెలిసిం ది. వికారాబాద్ జిల్లా లో 20 జడ్పీటీసీ, 20 ఎంపీపీ స్థానాలు,227 ఎంపీటీసీ స్థానాలనువెల్లడించింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెల చివరిలో లేదా వచ్చేనెల మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మొదలు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఎన్నికల కమిషన్ కూడా ఐదు దఫాలుగా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. అదేవిధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించి వివరాలు అందిస్తే వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా సిద్ధంగా ఉంది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాల లెక్కలు తేల్చింది.జిల్లాలో ఒక జిల్లా పరిషత్తు, 20 జిల్లా ప్రాదేశిక సభ్యులు,227ఎంపిటిసి స్థానాలు ఉన్నట్లు లెక్క తేల్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వానికి శాసనసభ తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసింది. కానీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో ఆర్డినెన్స్‌ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని దేశంతో ప్రభుత్వం ఆర్డినెస్ కోసం ప్రతిపాదనలను రాష్ట్ర గవర్నర్ కు పంపించింది. ప్రభుత్వం పంపిన ఫైల్‌ను గవర్నర్ ఆమోదిస్తూ సంతకం చేస్తే రిజర్వేషన్లపై కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా గవర్నర్ నిర్ణయం కోసం చూస్తున్నారు. ఆశావాహులు మాత్రం అప్పుడే గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలుపెట్టినట్లు కనిపిస్తుంది.జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థుల కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపిక వేటలో ఉన్నట్లు గ్రామాలలో హడావుడి మొదలైంది. జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలఅనంతరం గ్రామపంచాయతీల కు ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషనర్ తెలియజేయడంతో పల్లెల్లో ఎక్కడ చూసినా ఆశవాహుల ఎన్నికల సందడి మొదలైంది.

# ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించడమేలక్ష్యం :ఎమ్మెల్యే టిఆర్ఆర్

## రూ.27 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల అత్యాధునిక ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన...



ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.



పరిగి. మేజర్ న్యూస్ (జూలై 20). పరిగి నియోజకవర్గం ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించడమే లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. పట్టణంలో రూ.27 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల అత్యాధునిక ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ... "2014లో తను తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో రూ.5 కోట్లతో ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించానని, ఇప్పుడు పరిగి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ను పరిగికి ఆహ్వానించి, ఈ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయించానని తెలిపారు. ఈ ఆసుపత్రిని వికారాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కు అనుసంధానం చేసి, అక్కడి ప్రొఫెసర్లు, వైద్యులను రెగ్యులర్‌గా పరిగికి రావడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తద్వారా పరిగి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందే అవకాశం ఏర్పడుతుందన్నారు.

# చల్లాపూర్ పోతురాజుకు ఘనంగా బోనాలు...

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్.**మండలంలోని చల్లాపూర్ గ్రామంలో పోతురాజుకు ఘనంగా బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తుకొని మహి ళలు భారీగా వెళ్లి పోతురాజుకు నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులు వ్యవసాయం పండించుకోవాలన్నారు.అదేవిధంగా పోతురాజు గ్రామన్ని సుఖ సంతోషాలతో చూడాలి అని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శరణయ్య. లింగప్ప.మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్ మాజీ జడ్పిటిసి పకీరప్ప.అల్లపురం రమేష్.సుంకరి సిద్దప్ప.సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్.కె రాజు.జి కృష్ణ.ప్రకాష్.శివ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నైతిక విలువలు నేర్పడంలో
# రోటర్ డ్యామ్ కృషి అభినందనీయం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 20):** విద్యార్థులకు చిన్నతనం నుండే తమ బాధ్యతలనుసక్రమంగా నిర్వహించడం నేర్పించాలని పిల్లల తల్లిదండ్రులు పేర్కొన్నారు. చౌదరిగుడలోని రోటర్ డ్యామ్ ఇంటర్ నేషనల్ స్కూల్ లో విద్యార్థులచే ఇన్వెస్టిచర్ సెర్మనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఎదురయ్యే పరిస్థితులను తమ తెలివితేటలతో ఎదుర్కొని,పరిష్కరించుకునే విషయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండే శక్తిని పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు తప్పక ఉపయోగపడతాయని,



అందుకు ఆవిధంగా ప్రోత్సహించడానికి పాఠశాల యజమాన్యం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఇందులో హమైరా సహానీ అనే విద్యార్థిని హెడ్ గర్ల్ గా, అగస్త్య అనే విద్యార్థి హెడ్ బాయ్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి పాఠశాల అడ్వైజర్ వాసుదేవ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా పాఠశాల డైరెక్టర్ శ్వేతారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు కె. కృష్ణారెడ్డి పాల్గొని బాల, బాలికలను అభినందించారు.

# నూతన ఎస్సైను సన్మానించిన మార్కెట్ కమిటి చైర్మన్...




పరిగి ఎస్సైను సన్మానిస్తున్న మార్కెట్ కమిటి చైర్మన్ పరశురామ్ రెడ్డి.

పరిగి. మేజర్ న్యూస్(జూలై 20). పరిగి సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై బి.మోహన్ కృష్ణ ను ఆదివారం పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.పరశురాం రెడ్డి కలిసి పూల మాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను కాపాడాలని, నేరాల అదుపునకు కృషిచేస్తూ ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పరిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తౌరియా నాయక్, జిల్లా కార్యద ర్శులు మాధవరెడ్డి ,అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి ,డాక్టర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా ఇంద్రానగర్ బోనాలు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 20):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇంద్రనగర్ లో అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఆషాడ మాస బోనాల జాతర వేడుకల సందర్భంగా భక్తి పారవర్షంతో బోనాలను ఎత్తుకొని ఇంద్రనగర్ నుంచి ఊరేగింపుగా రామాయగూడ రోడ్ అలంపల్లి రోడ్ నుంచి ఎంఆర్పి పెట్రోల్ బంకు వద్ద ఉన్న అమ్మవారికి బోనాల సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పోతరాజు విన్యాసాల నడుమ డప్పుల చప్పుల్లతో అమ్మవారికి కాలనీవాసులు బోనాలు సమర్పించారు. ఆలయంలో బోనాల ప్రదక్షిణాలు శోభాయామానంగా కనిపిందు చేశాయి. ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ కాలనీవాసులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, శేఖర్ గౌడ్ ప్రశాంత్ గౌడ్, బోండాల శ్రీనివాస్ రంగరాజు ప్రవీణ్ గౌడ్, వసంత్ నాగరాజు వడ్ల ప్రవీణ్ మహేష్ శివకుమార్ శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామాన్ని సల్లగాసుడు తల్లి....



పూడూర్,మేజర్ న్యూస్ (జూలై 20):
అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న నారాయణ, మాజీ ఉపసర్పంచ్ దశరథ్ పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని దేవనోని గూడా గ్రామంలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.గ్రామ ప్రజలందరూ ఉదయం నుండి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

పోతురాజుల విన్యాసాలు డప్పుల దరువులు కొలహాలు యువకులు ఆటపాటలతో బోనాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి మహిళలు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ దేవతల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతో షాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించా రు. అమ్మ వారి ఆశీస్సులతో రైతులు పంటలు బాగా పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయకపోతే సమరమే

▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
▶▶ కందుకూరు మండల నూతన కమిటీ ఎన్నిక
▶▶ అధ్యక్షులుగా బండ అంజనేయులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 20): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం అమలు చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమమే చేపడుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.బీసీ సంక్షేమసంఘం కందుకూరు మండల నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మ్యానిపెస్టోలో పెట్టి కామారెడ్డి డిక్లేరేషన్ చేశారన్నారు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు అమలు చేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీలో నిలబడి భారీ స్థాయిలో గెలుపొందాలని సూచించారు. మండల అధ్యక్షులుగా బండ అంజనేయులు( లేమూర్) ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు,సలహాదారులను ఎన్నుకున్నారు.అనంతరం మండల అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ... ప్రభుత్వం బీసీలకు దామాష ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని, దానికి ప్రతి బీసీ కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు,జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు గెలవాలని అన్నారు. ఇట్టి బాధ్యతను ఇచ్చిన మండల,జిల్లా నాయకలు, ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పులగాజుల జంగయ్య, రమేష్ గౌడ్, ఎమ్మ అంజయ్య, రమేష్ గౌడ్, వరికుప్పల బాబు, ఇంద్రకంటి రవిందర్ గౌడ్, కాళీదాసుచారీ, డిల్లీ నారాయణ, అక్కెనపల్లి శ్రీనివాస్, మల్లేష్, బొడ్డుపల్లి రవి, దేరంగుల శ్రీరాములు,పల్స వెంకటేష్ గౌడ్, పగిడపాల వెంకటేష్, రాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వేములవాడ కార్లు ర్యాలీని విజయవంతం చేయాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై20): ఈ నెల 25న చలో వేములవాడ కార్లు ర్యాలీని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు.ఆదివారం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో మున్నూరు కాపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 25న రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం తలపెట్టిన చలో వేములవాడ ర్యాలీ సన్నాహక సమావేశంలో మండంలోని అన్ని గ్రామాల మున్నూరు సంఘం సభ్యులు భరీగా వె ళ్లి ర్యాలీలో పాల్గొన్నలని అన్నారు. మహేశ్వరం మండల మున్నూరు కాపులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి చలో వేములవాడ కార్ల ర్యాలీని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నురు కాపు సంఘం నాయకలు వాడికల పాండయ్య, ఆవుల క్రిష్ణ, వాడికల సిద్ధులు, గాజుల శ్రీశైలం, వనంపల్లి శ్రావణ్, నాగుల సత్యం, ఆవుల కుమార్ , ఆవుల యాదయ్య, మద్దూరి చంద్రయ్య, ఇమ్మడి ప్రవీణ్ పటేల్, కంది శ్రీనివాస్, ఆవుల రమేష్, ఇలిటం బిక్షపతి, ఆకుల వీరి బాబు, గాజుల నరసింహ, సిద్ధులు,వాడి కల నరసింహ, రాఘువేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మదయ వల్ల అంతా సుభిక్షం : మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 20): అమ్మవారి చల్లని దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లుతారని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సాయిబాబ కాలనీలో గల పోచమ్మతల్లి ఆలయంలో ఆషాడమాస బోనాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశిస్సులు నిరంతరం ప్రజలపై ఉంటాయని, సమాజంలో ఆద్యాత్మిక భావం పెంపొందించడంతో పాటుగా సేవా గుణాన్ని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని స్థానిక నాయకులు, కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, మురళిమోహన్ (అప్పి), కాలనీ వాసులు అమర్నాథ్ రెడ్డి, వెంకన్న బాబ, బాబు శర్మ,మంగ శంకర్, శ్రీను, శ్రీశైలం, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, కిరణ్, బబ్లూ, విష్ణువర్దన్ రెడ్డి, నీరటివాసు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా పోచమ్మ, ఈదమ్మ బోనాలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 20): కేశంపేట మండలం కొత్తపేటలో ఆదివారం ప్రజలు గ్రామదేవతలు పోచమ్మ, ఈదమ్మలకు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. గ్రామంలో మహిళలు బోనాలను బ్యాండు, డప్పు వాయిద్యాల నడుమ పోతురాజుల నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి బోనాలను తీసుకువెల్లి దేవతలకు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపును చూసేందుకు ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నవీన్‌కుమార్, జగదీశ్వర్, మాజీ ఎంపిటిసి మల్లేష్‌యాదవ్, నాయకులు జమాల్‌ఖాన్, నర్సింహ్మాయాదవ్, లక్ష్మయ్య, గణేష్‌గౌడ్, నరేష్‌యాదవ్, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఘనంగా బోనాల పండుగ...

### భక్తులతో కిక్కిరిసిన అమ్మవారి ఆలయాలు







శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 20) శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలంలోని పలు గ్రామాలలో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రోజున శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని అమ్మవారి ఆలయాలలో భక్తులు మరియు మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. మండలంలోని సంకేపల్లి, గోపులారం, ఇంద్రారెడ్డి నగర్, మహారాజ్పేట్, మిర్జాగూడ గ్రామాలలో భక్తులు బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాలకు తండోపతండాలుగా తరలివచ్చారు. మహిళలు తమ ఇంటి నుండి భక్తిశ్రద్ధలతో బోనాలతో అమ్మవారి ఆలయాలకు తరలివెల్లి, నైవేద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. పోతురాజుల విన్యాసాలతో మున్సిపల్ మరియు మండలాల్లోని పలు గ్రామాలలో ఆలయాల వద్ద సందడిగా మారింది. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచులు పొడవు శ్రీనివాస్, బయన్న, రవీందర్ గౌడ్, నరసింహారెడ్డి తదితరులు అన్నారు. బోనాల పండుగ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆలయాల వద్ద బందోబస్తును నిర్వహించారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, మోకిల సిఐ వీరబాబు ఎప్పటికప్పుడు భద్రత ఏర్పాటను పర్యవేక్షించారు.

## చిన్నారులకు ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేతల ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన జింకల భార్గవి, జంగయ్య దంపతుల కుమార్తె ఆశ్విత, కుమారుడు షణ్ముఖ్‌లకు ఆదివారం స్థానిక వాసవి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన శుభకార్యానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్‌లు స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి భార్గవి, జంగయ్య దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమోని యాదయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు

● కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి వైపు గ్రామాలు
● దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు
● ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం ● పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 20)**

ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందనిపల్లె పల్లె కు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృధి ఫలాలు అంది తీరుతాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి వైపు గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామాలలో ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలోదశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి తీరుతాం అని అన్నారు. కుల్కచర్ల మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను పరిగి ఎమ్మెల్యే , డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. చాపలగూడెం,తిరుమలపూర్, లాల్ సింగ్ తండా, కుసుమ సముద్రంలో – అనంతసాగర్, పుట్టపహాడ్, బిందెమ్ గడ్డ, చిన్న అంతారం, పెద్దా అంతారంలో, చెరువు ముందలి తండా, ఇప్పాయిపల్లి, ఘనాపూర్ ,సాల్విడ్ హన్యానాయక్ ,చల్లాపూర్ ,బండవెల్కిచర్ల బొమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో ప్రతి గ్రామానికి ఐదు లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.

అదేవిధంగా రాంపూర్ గ్రామంలోని చెంచు కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న మల్టీపర్పస్ భవనాల నిర్మాణానికి మరియు సాల్విడ్ గ్రామంలో చెంచు కాలనీలలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న మల్టీపర్పస్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, చెంచు వాసుల నివాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు. ప్రజలకు అన్ని అవసరాలకూ ఉపయోగపడేలా మల్టీపర్పస్ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు.చెంచులకు మొదటి దశలోనే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే ప్రతి నియోజకవర్గం లో నిర్మాణ దశల్లో ఉన్నాయని రాబోయే నెల రెండు నెలలో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బోలసాని భీంరెడ్డి, బ్లాక్ బి, దళిత సంఘాల అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కుమ్మరి స్వామి, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, రవి నాయక్, మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ,డైరెక్టర్ నాగని ఎల్లయ్య, మాజీ డైరెక్టర్ కామునిపల్లి వెంకటయ్య,తమ్మలి రామచంద్రయ్య, యూత్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య, మాజీ వార్డు సభ్యులు మోత్కూరు వెంకటేష్, కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, దొమ్మ బాబు, నాగని బిచ్చయ్య,విటల్ నాయక్, అయ్యల గారి కృష్ణయ్య, పోతగల కృష్ణ, తుప్పలి వెంకట్రాములు, తుప్పాలి బాలకృష్ణ, మేకుల భీమయ్య, దొమ్మ వెంకట్, కుదురుటి భాను, దోరేపల్లి నర్సింలు, కొమ్ము మల్లేష్, దండు నర్సింలు,నాగ ని మురళి, దొమ్మ గణేష్, నాగని మొగులయ్య, సాలేటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# ఎస్సీ లా గ్రాడ్యుయేట్లకు మూడు సంవత్సరాల న్యాయ శిక్షణ

● మాసానికి రూ.3,000 స్టైఫండ్
- మూడూ జిల్లాల అభ్యర్థులకే అవకాశం
● జూలై 31లోగా ఈపాస్ ద్వారా దరఖాస్తు చేయాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 20):** రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలకు చెందిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు మూడు సంవత్సరాల న్యాయ శిక్షణ కార్యక్రమాన్ని అందించేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు మాసానికి రూ.3,000 స్టైఫండ్, మొదటి సంవత్సరానికి ఫర్నిచర్, పుస్తకాల కోసం రూ.50,000 ఆర్థిక సహాయం అందించబడుతుం దని ఆయన వివరించారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 31లోగా ఈపాస్ వెబ్‌సైట్ (https://telanganaepass.cgg.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు.

**అర్హతలు:**

– అభ్యర్థి యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్సిటీలో నుంచి డిగ్రీ, లా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి.

– తల్లిదండ్రులు లేదా గార్డియన్ వార్షిక ఆదాయం రూ.2 లక్షలు మించకూడదు.

– ఇదివరకు ఈ శిక్షణ పొందనివారే దరఖాస్తు చేయగలరు.

ఈ అవకాశం రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు చెందిన అభ్యర్థులకే పరిమితం.

**శిక్షణ స్వరూపం:** ఎంపికైన అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు జిల్లా కోర్టులు, సెషన్స్ కోర్టులు, తాలూకా కోర్టుల్లో పని చేసే గవర్నమెంట్ ప్లీడర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వద్ద నేరుగా న్యాయ శిక్షణ పొందుతారు.ఇంటర్వ్యూకు సంబంధించిన తేదీ తర్వాత తెలియజేస్తామని, ఎంపికైన అభ్యర్థులు రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సెలెక్షన్ కమిటీ సమక్షంలో అసలుపత్రాలతో హాజరుకావాల్సి ఉంటుందని జి. వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# శ్రావణ మాసంకు సిద్దం అవుతున్న...
# తట్టెపల్లి అంబురామేశ్వర దేవాలయం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 20): ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న శ్రావణ మాసంకు పూజలకు పెద్దేముల్ మండల తట్టెపల్లి అంబురామేశ్వర దేవాలయం సిద్దం అవుతుంది.కర్ణాటక సరిహద్దు ...చుట్టు దట్టమైన అడవి ...అహ్లాదకరమైన వాతావరణం... సకల జనుల కోరిక తీరుస్తూ వారి కొంగు బంగారమై పూజలు అందుకుంటున్న కొలువైన అంబురామేశ్వరుడు.శ్రావణ మాసం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అక్కడ శ్రావణ మాసం నెల రోజులు పాటు భజన కార్యక్రమాలు కూడ కొనసాగుతాయి.శ్రావన్ మాసం చివరి సోమవారం పెద్ద ఎత్తున జాతర కార్యక్రమాలు జరుగుతాయి. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్ర భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్ర శాదీపూర్, కుంచారం సేడెం ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారు.పెద్దేముల్ మండల కేంద్రానికి సుమారు 18 కిలో మీటర్ల దూరంలో తాండూరు–జహిరాబాద్ మార్గం, కర్ణాటక సరిహద్దుకు నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది.పెద్దేముల్ మండల తట్టెపల్లి శివారుల్లో ఉన్న అంబురామేశ్వర దేవాలయాన్ని త్రేతాయుగంలో స్థాపించినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు.నాడు శ్రీ రామ చంద్రుడు అటవి మార్గంలో వెళుతుండగా చీకటి పడటంతో ఇక్కడ సేద తీరాడు.దాహం వేయడంతో ఉన్న బాణంతో గంగను పైకి తెప్పించాబు.అక్కడే లింగాన్ని ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు.అందుకే దానిని అంబురామేశ్వర



పెద్దేముల్ మండల తట్టెపల్లి అంబురామేశ్వర దేవాలయం(ఫైల్ ఫోటో)

దేవాలయంగా పేరు వచ్చినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు.దేవాలయం పక్కన పులి గృహం కూడ ఉంది.గతంలో మునులు, మహర్షులు భజన కీర్తనలు చేసేదని చెబుతున్నారు.ముఖ్యంగా ఆలయం పక్కన ఓ ఆశోక చెట్టు ఉంది.దాని ఆకులు గుండంలో వేస్తే మునిగి పోతాయి.అదే ఇతర ఆకులు వేస్తే మునుగవు. భక్తులు దీనిని చూసి ఆచర్య పోతారు.దేవాలయం పక్కన నీరు కొండల నుండి నిరంతంగా పారుతుంది.శ్రాణ మాసం నెల రోజుల పాటు ఇక్కడ భజనలతో పాటు వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమాలు కూడ జరుగుతాయి. సోమవారం, శనివారం లింగంకు పురోహితులచే ప్రత్యేక పూజలు జరుగుతాయి.

# ఘనంగా మాజీ సర్పంచ్ జాం రవి పుట్టినరోజు వేడుకలు...



జాం రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జులై 20):**

మూడుచింతలపల్లి తాజా మాజీ సర్పంచ్ జాం రవి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మూడు చింతలపల్లి పురపాలక సంఘం జగన్ గూడ గ్రామంలోని హోమ్ ఫర్ డిజబుల్ ఆశ్రమంలో కుటుంబ సభ్యులు, తోటి మిత్రులు, అనాధల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి శామీర్ పేట ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కు వాటర్ డిస్పెన్సరీ విరాళంగా అందజేశారు. ప్రెస్ క్లబ్ సభ్యులు జాం రవి ని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శామీర్ పేట బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నాగరాజు,నాయకులు వి.మురళి గౌడ్, అత్వెల్లి మురళి గౌడ్, జహంగీర్, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



# బోనాల పండగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి...

## లిపలువురు నేతలతో కలిసి పాల్గొన్న బుయ్యని

**తాండూరు, మేజర్ న్యూస్(జూలై 20):**

తాండూరు పట్టణంలో ఆదివారం నాడు జరిగిన బోనాల పండగ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ ఆదినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు నేతలతో కలిసి ఆయన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ చోట్ల ఉన్న అమ్మవారి ఆలయాలు సందర్శించారు.ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో న్యాయవాది నర్సింగ్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:బంటు వేణుగోపాల్,ప్రభాకర్



గౌడ్,వినాయక హాస్పిటల్ ప్రొపరేటర్ విఠల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐదే

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 20) : అసమానతలు లేని సమాజం కోసం పుట్టినదే ఎర్రజెండా అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, బ్రాహ్మణ పల్లి చౌరస్తాలోని అరుణ కన్వేన్షన్ హాల్ లో కాటంరాజు గౌడ్ అధ్యక్షతన సిపిఐ మున్సిపాలిటీ రెండో మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అసమానతలు రోజు రోజుకు తీవ్రమైతున్నాయని, ఆర్థిక అసమానతలతో సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.1925లో ఏర్పడ్డ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) తెలంగాణలో నిజాం నవాబుకి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాలను భూమిలేని నిరుపేదలకు పంచిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నేటికీ అమలు కాలేదని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ మత విద్వేషాలతో ప్రజల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు.తద్వారా ప్రజల ఐక్యతను దెబ్బతీసి మోడీ ప్రభుత్వం అధికారాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు.అనంతరం సిపిఐ స్టేట్ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ గెలిచిన తర్వాత ప్రపంచ దేశాల మధ్యన చిచ్చు పెడుతున్నారని అన్నారు. అధిక పన్నుల పేరుతో ప్రపంచ దేశాలను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పైన ఎర్ర జెండా నిరంతరం పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి చేస్తుందన్నారు. అనంతరం మున్సిపాలిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మున్సిపాలిటీ నూతన కార్యదర్శి గా అనంతుల కాటంరాజ్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కావలి నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు నీలమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్, అనురాధ, విజయ, శివ ప్రసాద్,బాలయ్య, మూలుగు నరసింహ, రాజు నాయక్, బొబ్బారి కృష్ణయ్య, శివ ప్రసాద్, నాగేశ్వర్, దేవా నాయక్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఒంటరితనం భరించలేక యువకుడి ఆత్మహత్య



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 20) : జీవితంలో ఒంటరితనానిన భరిం చలేక విరక్తి చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో వెలుగుచూసించి. వివ రాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామానికి చెందిన నల్ల లింగం (24) గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్నాడు. లింగం తల్లి,తండ్రి చనిపోగా ఉన్న ఒక్క అన్న వికలాంగుడు, అవివాహితుడు కావడంతో అతను కూడా ఊరికి దూరంగా యాదగిరిగుట్టలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలో ఊరి చివరన ఇంట్లో ఉంటూ కాలం వెల్లదీస్తున్న లింగంకు వివాహం కాకపోవడంతో ఒంటరి తనాన్ని అనుభవించ లేక తాగుడుకు అలవాటుపడ్డాడు. ఈ నెల 15న చివరగా కూలీపని కోసం వెల్లిన లింగం ఆ తరువాత ఎవరికి కనిపించలేదు. ఆదివారం లింగం ఉన్న ఇంట్లోనుండి దుర్వాసన వస్తుండటంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ గోపాల్ ఇంటి తలుపులు తెరచి చూడగా లింగం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. లింగం మృతదేహం కుల్లిపోయి ఉండటాన్ని గమనించిన పోలీసులు ఈనెల 15 నాడే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి బందువు నవీన్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గోపాల్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 20): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో ఆదివారం మృతి చెందిన వడ్ల శాంతయ్య కుటుంబానికి బీఆర్ఎస్ మండల నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, కుమార్, ధశరథ్, మహ్మద్, తక్రుభ్, మాధవ్, శ్రీశైలం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఏఎంసి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం యాదయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి యాదయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పడాల కృష్ణయ్య, రాములు, జంగయ్య, అంజయ్య, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, నరేష్ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.9వేల ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూలై 20): తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన కడారి తిరుపతయ్య ఈనెల 19న పాముకాటుకు గురై మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న గౌరి జువెల్లర్స్ అధినేత ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ అధినేత ఏమిరెడ్డి పాండురంగారెడ్డిలు ఆదివారం వారి తల్లిదండ్రులు దివంగత ఏమిరెడ్డి సుదర్శనమ్మ, అల్వాల్‌రెడ్డి, ఏమిరెడ్డి భారతమ్మ, మాధవరెడ్డిల జ్ఞాపకార్థం మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడారి తిరుపతయ్య కుటుంబీకులను తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి 3వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చుక్కాపూర్ మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ వెయ్యిరూపాయల ఆర్థిక సహాయం మృతుడి తండిర తండ్రి చిన్న జంగయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, మాజీ వార్డుసభ్యులు కాలూరి నర్సింహ్మ, నాయకులు కడారి యాదయ్య, కడారి పర్వతాలు, కడారి శివ శంకర్, , కాగుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగలో... పోతురాజుల వీరంగం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 20):5వ, 26వ డివిజన్లో పోతురాజుల వీరంగం వైభవంగా కొనసాగింది. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ, 26వ డివిజన్లో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తోపాటు ఎఐసిసి కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పారిజాతా రెడ్డి మాట్లాడుతూ... మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే జానపదాల జాతర.. బోనాల పండుగ ప్రతీక అన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎదుళ్ల ప్రతాపరెడ్డి,వినోద్ నాయక్, రాంరెడ్డి, శర్మ,మధుసూదన్ రెడ్డి,చావన్ నాయక్, మల్లేష్, రమేష్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, రజవర్ధన్ రెడ్డి, మరియు కాలనీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

## టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 20) :తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు అలుపెరుగని పోరాటం చేశారన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంట్టుందని చెప్పి కాలం గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడ నెరవేర్చిన పాపాన పోలేదాన్నారు.ఈ నెల 22న గన్ పార్క్ లో జరిగే చలో గన్ పార్క్ కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై ఉద్యమకారుల హామీలను నెరవేర్చుకునే విధంగా పోరాడాలని, చలో గన్ పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సామాజిక రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకతను సాధించే విధంగా

# నూతన పాలకవర్గం కృషి చేయాలి

### - పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి


నూతన అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి


నూతన ప్రధాన కార్యదర్శి యంజాల శివ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జులై 20): సూర్య యూత్ నూతన కమిటీ సామాజిక రంగంలో తనకుంటూ ఒక ప్రత్యేకత సాధించే విధంగా ముందుకు సాగాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రీ పార్కులో ఆదివారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సూర్య యూత్ సమావేశంలో యూత్ నూతన అధ్యక్షుడిగా బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యంజల శివ గౌడ్, ఉపాధ్యక్షులుగా బొక్క వినయ్ రెడ్డి, గాంధారి ప్రశాంత్, కోశాధి కారిగా బి.భవానీ శంకర్ యాదవ్, కార్యద ర్శులుగా యంజల ప్రదీవ్, రఘురాం రెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నల్లవెల్లి వినోద్, ఎం.శివారెడ్డి, మని కిషోర్, ఈశ్వర్, అల్వాల శాండి, మట్ట పవన్, సోషల్ మీడియా కన్వీనర్లు డి.విశ్వ ముదిరాజ్, వినయ్ శర్మ, జవాజీ అవినాష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇప్పటి వరకు పాలకవర్గం సభ్యులుగా కొనసాగిన అధ్యక్షుడు జవాజి శరత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పావులూరి లోకేష్, కోశాధికారి అల్వాల సంతోష్ లను మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నేటి పరిస్థితులకు అనుగుణంగా నూతన పాలకవర్గం యూత్ ద్వారా మరిన్ని సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక శ్రేయస్సు కోసం ఐక్యతతో శక్తివంచన లేకుండా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు బోయవల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యంజాల భాస్కర్ గౌడ్, కె.ఎం రెడ్డి, పసులాది కుమార్, కాసుల వెంకటేష్, మట్టా రమేష్, సింగారం మహేష్, శ్రీకాంత్, విక్రమ్ గౌడ్, కృష్ణ గౌడ్, తిరుమల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కొంతం కిరణ్, యంజాల కార్తీక్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీడ్ బాల్స్ ద్వారా మనం

# కృత్రిమ పద్ధతిలో అడవులను సృష్టించవచ్చు...

### పరిగి సబ్ జైల్ సూపరిండెంట్ రాజ్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 20):** సీడ్ బాల్స్ ద్వారా మనం కృత్రిమ పద్ధతిలో అడవులను సృష్టించవచ్చునని పరిగి సబ్ జైల్ సూపరిండెంట్ రాజ్ కుమార్ తెలిపారు. జైళ్ళ శాఖ డీజి డాక్టర్ సౌమ్య మిశ్రా ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వనమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా పరిగి సబ్ జైలు సూపర్ఇండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పరిగి ప్రాంత శివారు కొడంగల్ రోడ్ కి ఇరు వైపుల ఖాళీగా ఉన్న బీడు భూముల యందు 2000 సీడ్ బాల్స్ చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీడ్ బాల్స్ చల్లడం అనేది తక్కువ శ్రమతో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కలు నాటే కార్యక్రమం అని అన్నారు. సీడ్ బాల్స్‌లో ఉండే విత్తనాలు వర్షాకాలంలో వర్షాన్ని వినియోగించు కొని మొక్కలుగా మొక్కలు వృక్షాలుగా మారుతాయి అని ఈ సీడ్ బాల్స్‌కు నిర్దేశించిన ప్రదేశం అని కాకుండా ఎక్కువ విస్తీర్ణం ఆక్రమించుకుని మొక్కలుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రత్యక్షంగా మొక్కలు నాటే అవకాశం లేని చోట కూడా ఈ సీడ్ బాల్స్ ద్వారా మనం పరోక్షంగా మొక్కలు నాటవచ్చునని అన్నారు. ఈ సీడ్ బాల్స్ ద్వారా మనం కృత్రిమ పద్దతి లో సహజ అడవులను కూడా సృష్టించవచ్చు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ ఇప్పటివరకు 2 లక్షల సీడ్ బాల్స్ తయారు చేసి చల్లడం జరిగినది అని అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్ల పెట్రోల్ బంకలలో సీడ్ బాల్స్‌ని ఉచితంగా పంపిణి చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది యాద గిరి, శ్రీను, పోలీస్ సిబ్బంది కృష్ణ, అక్షయ్, నరేష్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పేద రైతు ఎద్దు మృతి

- మృతి చెందిన ఎద్దు విలువ రూ.70 వేలు
- లబోదిబోమంటు కన్నీరు పెట్టుకున్న పాడి బాధితుడు ర్యాలపేట్ అశోక్
- ప్రభుత్వం తమను ఆదుకోవాలంటున్న రైతు



**యాలాల మేజర్ న్యూస్ (జూలై20):** మండలం పరిధిలోని అక్కంపల్లి గ్రామనికి చెందిన ర్యాలపేట్ అశోక్ ఎద్దు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన సంఘటన జుంటుపల్లి రామస్వామి దగ్గర శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధిత రైతు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం అక్కంపల్లి గ్రామనికి ఎద్దు తన వ్యవసాయ పత్తి పొలం వద్ద గడ్డి మేస్తోంది. భారీ వర్షం కురవడంతో ఈ క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ వైరు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ.70 వేలు ఉంటుందని అన్నారు. తమను ప్రభుత్వం అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు. ఈ కార్యక్రమంలో జుంటుపల్లి ఆసుపత్రి వెటర్నరీ ఏహెచ్ నారాయణ పరిశీలించారు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కుటుంబం....



**బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (జూలై 20):** బషీరాబాద్ మండల కేంద్రంలో గ్రామ దేవత ఎల్లమ్మ పోచమ్మ మైసమ్మ తల్లి ఆషాడం మాస బోనాల జాతర పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే తనయుడు రోహిత్ మల్కోడు నవ్య, కోడలు మొక్కులు తీర్చుకున్నారు.



## యాలాల నూతన ఎస్ఐగా విఠల్ బాధ్యతలు స్వీకరణ




యాలాల మేజర్ న్యూస్:(జూలై 20) పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కొంపల్లి విఠల్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన గిరిన్న వికారాబాద్ పోలీసు స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి,తన వంతు కృషి చేస్తానని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## పరిగి ఎస్సైగా మోహన్ క్రిష్ణ...

### బాధ్యతలు స్వీకరించిన ఎస్సై...




**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 20).** పరిగి నూతన ఎస్సైగా బి. మోహన్ క్రిష్ణ ఆదివారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఇటీవల జిల్లాలో ఎస్సైలు బదిలీలలో భాగంగ పరిగి లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్ వికారాబాద్ వీ ఆర్ కు బదిలీ కాగా ప్రోహిబిషన్ ఎస్సై వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న మోహన్ క్రిష్ణ ను పరిగి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్‌ఓగా నియమించారు. ఆదివారం ఉదయం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ క్రిష్ణ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## పెద్దేముల్ ఎస్ఐగా కడల వేణుకుమార్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 20):** పెద్దేముల్ మండల నూతన ఎస్ఐగా కడల వేణుకుమార్ అదివారం పదవి బాద్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన ప్రశాంత్ వర్దన్ వికారాబాద్ జిల్లా కోడంగల్ పోలీస్ స్టేషన్‌కు బదిలి అయ్యారు. ప్రశాంత్ వర్ధన్ సుమారు 45 రోజుల క్రితమే పెద్దేముల్ ఎస్ఐ బాద్యతలు చేపట్టారు. అకస్మాత్తుగా ట్రాన్సవర్ కావడంతో మండల నాయకులు ఆచర్యానికి గురయ్యారు. సుమారు రెండు సంవత్సరాల పరిది కాలంలో సుమారు ముగ్గురు ఎస్ఐలు బదిలి కావడం విషేషమని అంటున్నారు.

# "మహిళల ఆర్థిక భద్రతకు కెనరా ఏంజెల్!"

**● లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ ● క్యాన్సర్ బీమా, డెబిట్ కార్డు, డిస్కౌంట్లతో మహిళలకు ప్రత్యేక సేవింగ్స్ ఖాతా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 20):**
మహిళలు ఆర్థికంగా స్వావలంబిగా మారేందుకు ఉపకరించేలా కెనరా బ్యాంక్ ఒక వినూత్న సేవను ప్రారంభించింది. మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "కెనరా ఏంజెల్" సేవింగ్స్ ఖాతా గురించి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ ఒక ప్రకటన ఆదివారం లో వివరాలు వెల్లడించారు.

**"ఒక్క ఖాతాతో అనేక ప్రయోజనాలు" – శివ ప్రసాద్**

"18 నుంచి 69 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళలు ఈ ఖాతా ద్వారా తమ డబ్బును భద్రంగా నిల్వ చేయడమే కాకుండా, ఆరోగ్య భద్రత, ప్రత్యేక ఆఫర్లు, డెబిట్ కార్డు లాంటి అనేక ప్రయోజనాలను పొందవచ్చు" అని శివ ప్రసాద్ పేర్కొన్నారు.

**ఇన్షూరెన్స్‌తో భరోసా..**

ఈ ఖాతాదారులకు క్యాన్సర్ కేర్ ఇన్సూరెన్స్, పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ లభిస్తాయని, అనుకోని పరిస్థితుల్లో ఆర్థిక భారం తగ్గించేందుకు ఇది కీలకంగా ఉంటుందని తెలిపారు.



**విశిష్ట డెబిట్ కార్డు – డిస్కౌంట్ల జత..**

ఖాతా ఓపెన్ చేసిన ప్రతి మహిళకు రూపే ప్లాటినమ్ డెబిట్ కార్డు మంజూరు చేస్తారని, దీని ద్వారా పలు బ్రాండ్ల వద్ద డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని వివరించారు.

**ఖాతా ప్రారంభ ప్రక్రియ ఇలా..**ఖాతా తెరవాలనుకునే మహిళలు సమీప కెనరా బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించాలని, అప్లికేషన్ ఫారం, ఫోటో, పాన్ కార్డు/ఫారం 60, గుర్తింపు మరియు చిరునామా రుజువులను సమర్పించాల్సి ఉంటుందని శివ ప్రసాద్ తెలిపారు.

# నిర్మాన్ స్పిన్నర్స్‌లో 300 ఉద్యోగాలు

**అర్హులైన వారికి శిక్షణ, వసతి, పలు సదుపాయాలు**

**ఉపాధి కల్పన అధికారి యం. రాధిక**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, జూలై 20:**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖల్సాలో ఉన్న నిర్మాన్ సీతారామ్ స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో 300 మెషిన్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక తెలిపారు. పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ అర్హతలు ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని, విద్యలేనివారూ అర్హులేనని పేర్కొన్నారు.ఉద్యోగార్థుల వయస్సు 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి. నెలకు రూ.10,000 నుంచి రూ.17,000 వరకు వేతనం చెల్లించనున్నారు. రోజుకు 8 నుంచి 12 గంటల షిఫ్టుల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, బ్యాచిలర్ పురుషులకు ఉచిత వసతి, మహిళల కోసం ప్రత్యేక హాస్టల్, తాగునీరు, ఉచిత భోజనం, వైద్య సదుపాయాలు, పిల్లల కోసం ప్లే స్కూల్ లాంటి సౌకర్యాలు ఉంటాయని ఆమె వివరించారు. అదనంగా హాజర్ బోనస్, రెఫరల్ స్కీం, సీనియారిటీ ప్రోత్సాహకాలు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ, డెంటల్ చికిత్సకు సబ్సిడీ, క్యాంపస్‌లో సూపర్ మార్కెట్, ఏటీఎం వంటి సౌకర్యాలు కూడా కల్పించనున్నట్టు చెప్పారు.ఇతర వివరాలకు 7055102200, 9866465024, 7386809422 నెంబర్లలో సంప్రదించాలని యం. రాధిక సూచించారు.



# కులాంతర వివాహం చేసుకున్న జంటకు రక్షణ కల్పించాలి

**కేవీపీఎస్, ప్రజా సంఘాలు**

**యాలాల మేజర్ న్యూస్:(జూలై 20)** మండలం జుంటిపల్లి గ్రామానికి చెందిన కర్నె రాకేష్,సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగూడ గ్రామానికి చెందిన సరిత ఒకరికొకరు మనస్ఫూర్తిగా ప్రేమించుకుని పెళ్లి చేసుకోవడం జరిగింది.ఈసందర్భంగా రాకేష్ సరిత జంటకు రక్షణ కల్పించాలని యాలల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.కులాంతర వివాహం చేసుకున్న జంటకు పూర్తి మద్దతుగా వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్,)వ్యవసాయ కార్మిక సంఘం,ఎమ్మార్పీఎస్ నిలిచాయి.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప్పలి మల్లయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ..కుల మతాంతర వివాహాలు చట్టవిరుద్ధం




కాదని,చట్టబద్ధమైనని వివాహం సహజీవన ఒప్పందమని,పౌర సమాజం, ప్రోత్సహించాని తెలియజేశారు.

# బోనమెత్తిన పగిడిపల్లి కట్టమైసమ్మ తల్లీ..!



**● మమ్మేలూ.. జుంటుపల్లి ప్రాజెక్టు కట్టమైసమ్మ తల్లీ..!**
**● పగిడిపల్లిలో ఘనంగా ఆషాడం బోనాలు**

యాలాల మేజర్ న్యూస్:(జూలై 20)
అమ్మ చల్లంగా దీవించు అంటూ..! ఆదివారం పగిడిపల్లి జుంటుపల్లి ప్రాజెక్టు దగ్గర కట్టమైసమ్మ దేవాల యంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా జరిగింది.పగిడిపల్లి, జుంటుపల్లి వాసులు హాజరై మహిళలు గ్రామంలో బోనాలను ఊరేగింపుగా తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.కోరిన కోరికలు తీర్చే పేరున్న కట్టమైసమ్మను భక్తులు దర్శనం చేసుకున్నారు, ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా చేవెళ్లలో బోనాల ఉత్సవాలు....



అమ్మవారి ఆలయం వద్ద బోనాలతో మహిళలు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20)** ఃఆషాడమాసం బోనాల ఉత్సవాలు ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయా కాలనీల్లో బోనాల ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు బోనాలను అందంగా ముస్తాబు చేసి బోనాలను ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించారు. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునాకాలు, డప్పుచప్పుళ్లతో బోనాల ఊరేగింపు ఘనంగా సాగింది. చేవెళ్లలో ఉన్న అన్ని గ్రామ దేవతల ఆలయాలను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.



అమ్మవారి ఆలయం వద్ద బోనాలతో మహిళలు, పోతరాజులు

## కొండారెడ్డిపల్లి పాఠశాలకు బెంచ్‌లు అందజేత



కొండారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెంచీలను అందజేస్తున్న జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ బెంచీమార్క్ సంస్థ చెర్మెన్ నాగశ్రీధర్ తదితరులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 20):** కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆదివారం సికింద్రాబాద్‌కు చెందిన జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ 40 బెంచీలను అందజేసింది. పాఠశాలకు బెంచీలు అందించిన సంస్థ ప్రతినిధులకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ బెంచీమార్క్ సంస్థ చైర్మెన్ నాగశ్రీధర్, జడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చక్రధర్‌రావు, మల్లికార్జున్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, చెన్నప్ప, రాజ్‌కుమార్‌రెడ్డి, రవికుమార్, లావణ్య, కవిత, వినీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి



అల్వాలలో కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 20):**
కేశంపేట మండలం అల్వాలలో శనివారం రాత్రి కుక్కల దాడిలో 4 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన కురువ మల్లేష్‌కు చెందిన గొర్రెలను తన దొడ్డిలో ఉంచాడు. అర్ధరాత్రి సమయంలో కుక్కల గుంపు దొడ్డిలోని గొర్రెలపై దాడి చేసి చంపాయి. కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 50 వేలకు పైగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన రైతు మల్లేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తాండూరు నియోజకవర్గం స్థాయిలో
# కొత్త రేషన్ కార్డులు పంపిణీకి అన్ని ఏర్పాట్లు...

- నియోజకవర్గానికి ఆరు వేల రేషన్ కార్డులు మంజూరు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

తాండూరు, మేజర్ న్యూస్(జూలై 20):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగ జారీ చేసిన తెల్ల రేషన్ కార్డులు తాండూరు నియోజకవర్గంకు దాదాపుగా ఆరువేల వరకు కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. నియోజకవర్గంలోని బషీరాబాద్, యాలాల్,పెద్దేముల్,తాండూరు మండలాలకు మంజూరు ఐన కొత్త రేషన్ కార్డులను ఈ నెల 22,23 తేదీలలో ఆయా మండలాల్లో పంపిణీ చేయనున్నారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయదానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.మొదటి రోజైన రేపు మంగళవారం నాడు బషీరాబాద్, యాలాల మండలాల్లో,బుధవారం నాడు పెద్దేముల్,తాండూర్ మండలాల్లో తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు ఆయా మండలాలకు చెందిన తహశీల్దార్ లు,వివిధ శకల అధికారులు పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పెద్దేముల్ మండలంలో ఉరూర ఆషాడ మాస బోనాలు





పెద్దేముల్ మండల మారేపల్లి వద్ద పూజలు అందుకుంటున్న మైసమ్మ అమ్మవారు.



పెద్దేముల్ తండాల్లో పూజలు అందుకుంటున్న భవాని మాత

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూలై 20): పెద్దేముల్ మండలంలో ఆషాడ మాస బోనాలు ఉరూర అంగ రంగ వైభవంగా కొనసాగాయి. ఉదయం దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 3గంటల నుండి భక్తులు బోనాలతో వెళ్లారు. పెద్దేము ల్ మండల పెద్దేముల్ తండాలో భవాని మాతకు పూజారి రాజు స్వామి ఆరతి, హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. మారే పల్లిలో గ్రామ పెద్దల సహకారంతో ఆరే మైసమ్మ దేవతకుపెద్ద ఎత్తున భో నాలు తీశారు. మంబాపూర్‌లో గ్రామ పెద్దల సహకా రంతో ఉరడమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసిన బెనాలు తీవారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌సీ నగర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై 20): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల పండుగ వేడుకలు ఎన్ ఎఫ్ సి నగర్ లో ఆదివారం ఘనం గా జరిగాయి. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్, బొక్కొనిగూడ, చందుపట్ల గూడ గ్రామాలలో గ్రామదేవతలైన చిత్తరమ్మ, పోచమ్మ ఆలయాల వద్ద భక్తులు మహిళలు ప్రత్యేక పూజలు జరిపి బోనాలను సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు చందుపట్ల అశ్విని వెంకటరెడ్డి, కొమ్ము గోని రమాదేవి మహిపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, లింగస్వామి, సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆల్వ వీరారెడ్డి, స్థానిక నాయకులు వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలి

- వచ్చే నెల 3న ముదిరాజ్‌ల బహిరంగ సభను జయప్రదం చేయాలి
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్, నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 20 ): ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్‌ల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీసీ ఏ లోకి మార్చేందుకు బీసీ కమిషన్‌కు నివేదిక అందించడంలో జాప్యం జరగడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజ్‌లను బీసీ ఏ లోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 3న కొడంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాటూర్ హనుమంతు, మడిగే శ్రీనివాస్, కూర వెంకటయ్య, జగతి అశోక్, వెంకటయ్య, నర్సప్ప, బాల్‌రాజ్, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జూలై 20): దోమ మండలపరిధిలో ని దాదాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో గ్రామస్తుల ఆహ్వానము మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. సకాలంలో వర్షాలు పడి గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల బీఆర్ యస్ పార్టీ నాయకులు సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ నర్సింలు నావాజ్ రెడ్డి మాజీ పార్టీ అధ్యక్షులు హన్మంత్ స్థానిక బీఆరెస్ నాయకులు గురు చరణ్, దస్తయ్య, మొగులయ్య, చెన్నయ్య, పార్టీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం పార్టీ నాయకులు కుర్వ వెంకటయ్య ఇంటికి వెళ్లి ఆరోగ్యపరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గుము దాల గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం సూర్య ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి మృతిచెందడం తో వెళ్లి వారి కుటుంబంను పరామర్శించారు.

# కట్ట మైసమ్మబోనాల పండుగ పూజలో పాల్గొన్న దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (జూలై 20): దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో కట్ట మైసమ్మబోనాల పండుగ సందర్భంగా ఆలయంలో అమ్మ వారికి పూజలు చేసి గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ఉండాలని అమ్మ వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరుకున్న దేవాలయ కమిటీ ఛైర్మన్ రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శ్రీకాంత్,రామక్రిష్ణ ధనేశ్వర్,మహిపాల్ రెడ్డి,ఆనంద్, గోపాల్,రాఘవేందర్, రవి కుమార్, చంద్రకాంత్,రాఘవేందర్ రెడ్డి, ఇస్తయ్య, కిరణ్ , శ్రీనివాస్, చెన్నయ్య, చంద్రకాంత్, సత్యనారాయణ, రమణాజీ, కృష్ణ, శ్రీనివాస్, సాయి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జూలై 20): దోమ మండలపరిధిలో పాలేపల్లి శ్రీజ ప్రతాప్ గౌడ్ తనయుడు చిరంజీవి వేదాన్స్ మొదటి పుట్టిన ఆదివారం దోమ ఎస్ జి గార్డెన్స్‌లో జరిగే వేడుకకు హాజరై బాబుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కేఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, సొసైటి ఛైర్మన్ యాదవ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్, మణికంఠ, మల్లికార్జున్, శ్రీనివాస్, నితిన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.